# కాంగ్రెస్ మాయ మాటలు నమ్మొద్దు

- ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- కేతేపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం



కేతేపల్లి : కొప్పోలులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, పక్కన ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, దూదిమెట్ల బాలరాజు యాదవ్ డాక్టర్ చెరుకు సుధాకర్

కేతేపల్లి, నవంబర్ 8 : కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సూచించారు. మండలంలోని కొప్పోలు, భీమారం గ్రామాల్లో బుధవారం రాత్రి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన రేవంత్‌రెడ్డి మాటలు రాష్ట్ర ప్రజలు నమ్మేస్థితిలో లేరని పేర్కొన్నారు సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరకుండా పార్టీ నాయకులు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. అధికారంలో ఉన్నన్నీ రోజులు ఏమి చేయని నాయకులు మరొక్క అవకాశం ఇవ్వమని ప్రజలను కొరడం సిగ్గుచేటన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని తెలిపారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని అన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే కనపడే పార్టీలను ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి చిరుమర్తి లింగయ్యకు భారీ మెజార్టీ తీసుకురావాలని ఎంపీ కోరారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ఎవరెన్ని కుట్రలు పన్నినా బీఆర్ఎస్ గెలుపును ఎవరూ అడ్డుకోలేరన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వాదించాలని కోరారు.

## ఎంపీ, ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

ప్రచారం కోసం గ్రామానికి వెళ్లిన ఎంపీ, ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు స్వాగతం పలికారు.ఆయా గ్రామాల్లో అధిక సంఖ్యలో భారీ ర్యాలీగా ప్రచారం నిర్వహించారు. వారు కాలినడకన తిరుగుతూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కారుగుర్తుకు ఓటు వేయమని ఎమ్మెల్యే ఓటర్లను కోరారు. ఆయా కార్యక్రమాల్లో గొర్రెలు, మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం వెంకట్‌రెడ్డి, చిముట వెంకన్నయాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జడ్పీటీసీ బొప్పని స్వర్ణలతాసురేశ్, సర్పంచులు బడుగుల శ్రీనివాస్‌యాదవ్, చింతమళ్ల అశ్విని, నాయకులు కె.భిక్షంరెడ్డి, జి,నాగరాజు, జి.వెంకటయ్య, పజ్జూరి విష్ణు, సయ్యద్ ఫరీద్ పాల్గొన్నారు.



నకిరేకల్ 5వ వార్డు చీమలగడ్డలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరించి ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్



నకిరేకల్ మండలం వల్లభాపురం గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్‌గౌడ్

# ఇంటింటికీ అభివృద్ధిని వివరిస్తూ బీఆర్ఎస్ ప్రచారం

నకిరేకల్, నవంబర్ 8 : బీఆర్ఎస్ పాలనలో నకిరేకల్ అభివృద్ధి చెందిందని, మరింత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. నకిరేకల్ 5వ వార్డు చీమలగడ్డ ప్రాంతంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను తెలియజేస్తూ, పదేండ్లలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. 30న నిర్వహించే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి చిరుమర్తిని గెలిపించాలని కోరారు. ఆయన వెంట వైస్ చైర్మన్ మురారిశెట్టి కృష్ణమూర్తి, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు సామ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు గుర్రం గణేశ్, రాచకొండ వెంకన్న, వార్డు ఇన్‌చార్జి యాతాకుల కిరణ్, నాయకులు వంటెపాక కరుణాకర్, యాసారపు శ్రీను ఉన్నారు. అలాగే మండలంలోని వల్లభాపురం గ్రామంలో మాద ధనలక్ష్మీ నగేశ్‌గౌడ్ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె వెంట గ్రామశాఖ అధ్యక్షుడు భీమనబోయిన ప్రసాద్, ఉపాధ్యక్షుడు నిమ్మల సైదులు, మాజీ సర్పంచ్ భీమనబోయిన వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మాద లక్ష్మీనారాయణ ఉన్నారు. మండలంలోని పాలెం, అర్ధవారి గూడెంలలో సర్పంచ్ ఏకుల కవితావిజయ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలోబీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నోముల తేజ్‌కుమార్, మాజీ ఎంపీటీసీలు నాగేల్లి వెంకటయ్య, మాచర్ల స్వామి పాల్గొన్నారు.

కట్టంగూర్ : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని బుధవారం కట్టంగూర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తరాల బలరాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, కట్టంగూర్ పట్టణ ఎన్నికల ఇన్‌చార్జి పెద్ది బాలనర్సయ్యగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు చౌగోని జనార్దన్, మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీనివాస్, నాయకులు బొల్లెద్దు యాదయ్య, మేకల రమేష్, శ్రీపాద రామకృష్ణ, నోముల వెంకటేశ్వర్లు, మునుగోటి ఉత్తరయ్య, అంతటి నగేశ్, పోగుల అంజయ్య, గోగు సైదులు, నాగరాజు, శ్రీను, చిక్కుల లింగస్వామి, జిల్లా యాదయ్య పాల్గొన్నారు.

చిట్యాల : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను మరోసారి ఆశీర్వాదించాలని బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటి ప్రచారం చేశారు. 9వ వార్డులో కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, 4వ వార్డులో కౌన్సిలర్ జమాండ్ల జయమ్మా శ్రీనివాసరెడ్డి, 6వ వార్డులో కౌన్సిలర్ పందిరి గీత ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 6వ వార్డులో మార్కెట్ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, కోఆప్షన్ సభ్యుడు పాటి మాధవరెడ్డి పాల్గొన్నారు.



చిట్యాల: 6వ వార్డులో కౌన్సిలర్ గీత ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కట్టంగూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ బలరాములు, బీఆర్ఎస్ శ్రేణులు



గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

# గులాబీ జెండానే కొండంత అండ : మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, నవంబర్ 8 : ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎవరూ ఊహించని రీతిలో అభివృద్ధితో అన్ని ప్రాంతాల రూపురేఖలు మార్చిన బీఆర్ఎస్ పార్టీ, గులాబీ జెండాయే అందరికీ కొండంత అండ అని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆ నమ్మకంతోనే అంతా ఆయా పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 19, 34, 35 వార్డుల నుంచి కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సుమారు 450 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపించగానే కొత్త బిచ్చగాళ్లలాగా కాంగ్రెస్, బీజేపీ నాయకులు వచ్చి ఇస్తున్న హామీలను ప్రజలెవరూ నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎన్నో ఏండ్లు పాలించినోళ్లు ఆనాడు ఏమాత్రం అభివృద్ధి చేయకపోగా ఇప్పుడేదో కొత్తగా చేస్తామంటే నవ్వుకుంటున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అతి తక్కువ సమయంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి నేడు యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణలో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. అటువంటి వినూత్న రీతిలో అందుతున్న సంక్షేమ, అభివృద్ధిని ప్రజలే స్వచ్ఛందంగా వివరిస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్‌కు ఓటు వేసినంకనే ప్రజలందరి తలరాతలు మారినాయని.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని పాంతాల్లో లబ్ధిపొందని ఏ ఒక్క ఇల్లుందా అని ప్రశ్నించారు. గత పదేండ్లుగా ఎవరూ ఊహించని రీతిలో కొనసాగుతున్న అభివృద్ధితో సీఎం కేసీఆర్ నాయకత్వంపై మరింత విశ్వాసం పెంచుకున్నారని.. ఇచ్చిన హామీలే కాకుండా అవసరమనుకుంటే అదనంగా అమలు చేసిన ఘనత ఒక్క బీఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. అందుకే అభివృద్ధి నిరోధక పార్టీల్లో ఇంకా కొనసాగలేమని ఆయా పార్టీలకు స్వస్తి చెప్పి బీఆర్ఎస్ గూటికి స్వచ్ఛందంగా వలస వస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు జ్యోతీకరుణాకర్, ఎంఏ అజీజ్, తాహెర్ పాషా పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట ప్రధానాలయంలో స్వామి వారి వద్ద బీ ఫామ్‌ను ఉంచి తీసుకొస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

# లక్ష్మీనర్సింహుడి సనిధిలో ప్రభుత్వ విప్ సునీత బీ ఫామ్

యాదగిరిగుట్ట, నవంబర్ 11 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత దాఖలు చేయనున్న బీ ఫామ్‌ను స్వామి వారి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలేరులో నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, మాజీ సర్పంచులు పల్లెపాటి బాలయ్య, కందాల రంగారెడ్డి, బీఆర్ఎస్ మాసాయిపేట గ్రామశాఖ అధ్యక్షుడు గుణగంటి బాబురావు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

నార్కట్‌పల్లి, నవంబర్ 8 : మండలంలోని బాజకుంట, అక్కెనపల్లి గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్‌డీఓ పీడీ కాళిందిని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలుకు సంబంధించి రికార్డులు పరిశీలించారు. కొనుగోలు చేసిన రైతుల సమాచారం త్వరగా ట్యాబ్‌లలో నమోదు చేయాలన్నారు. అలాగే రైతులతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ఆరబెట్టిన ధాన్యం తీసుకురావాలని సూచించారు. ఆమె వెంట ఏపీఎం డి.మైసేశ్వర రావు, సీసీలు వి.జ్యోతి, డి. రమాదేవి పాల్గొన్నారు.

## శాలిగౌరారంలో..

శాలిగౌరారం : గురజాలలో ఐకేపీ కేంద్రంతో పాటు శాలిగౌరారంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఓ సౌమ్యశృతి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యాన్ని తేమశాతం పూర్తిగా తగ్గే వరకు ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తేవాలని సూచించారు. ఐకేపీ ఏపీఎం జానకి, పీఏసీఎస్ సీఈఓ నిమ్మల ఆంజనేయులుగౌడ్ ఉన్నారు.